# మమతానుబంధం

అరిగె రామారావు

మాలక్ష్మమ్మని క్రింద పడుకోబెట్టారు

కొడుకులకూ, కూతుళ్ళకూ అర్జంటు టెలిగ్రాంలు వెళ్ళాయి

ఆ సాయంత్రానికల్లా గుంటూర్లో వుంటున్న ఆమె పెద్దకొడుకు సత్యమూర్తి అతని భార్య సత్యవతమ్మా వచ్చారు

ఇంటిముందు వాళ్ళ రిక్షాలు ఆగడం చూసి ఇరుగుపొరుగు వాళ్ళంతా మూగారు

మరణమాసన్నమై నిర్జీవనా స్థితిలో వున్న తల్లిని చూడగానే సత్యమూర్తికి మాతృప్రేమ పొర్లుకు వచ్చింది; దుఃఖం ముంచుకు వచ్చింది క్రింద చాపమీద తల్లి ప్రక్కన కూర్చున్నాడు.

తల్లి మొగంమీదకు వంగి, "అమ్మా! చూడు. నేను - సత్యమూర్తిని! నీ కోడలు కూడా వచ్చింది చూడమ్మా!" అంటూ తల్లిని తట్టి పిలిచాడు

మాలక్ష్మమ్మ కదల్లేదు - మెదల్లేదు అలాగే కట్టెలాగా పడివుంది కళ్ళయినా విప్పిచూళ్ళేదు

సత్యవతమ్మ "అత్తయ్యా, అత్తయ్యా!" అని పిలిచింది

ఎవరి పిలుపుకూ అందని అచేతనా స్థితిలో వుంది ఆ ముసలి ప్రాణం

ఇంతలో ఎవరో తులసినీళ్ళు తీసికొచ్చి సత్యమూర్తి చేతికిచ్చారు

"తెల్లారగట్టనించీ ఇదిగో ఇట్టాగే మాటా మంతీ లేకుండా పడివుంది ఆ తులసినీళ్ళు మీఅమ్మ నోట్లో పొయ్యి నాయనా!" అన్నారు

సత్యమూర్తి వుద్ధరిణిలో తులసినీళ్ళు మెల్లగా తల్లి నోట్లోకి జారవిడిచాడు

నీళ్ళు మెల్లగా గొంతులోకి దిగాయి. సన్నగా గురక వచ్చింది కొద్దిగా గుడ్లు కదిలించింది

ప్రక్కింటి చయిన్లుగారి భార్య సోందేవమ్మగారు. "అదిగో గురక వచ్చింది! మహాతల్లి పెద్ద కొడుకు చేతిమీదుగా పోవాలని వుందేమో!" అంది

మిగతావాళ్ళు "తొలిచూలు సంతానం కదా! పెద్ద కొడుకు మీద ప్రేమ వుంటుంది మరీ!" అన్నారు.

ఆమె ప్రాణం పోతుందేమోనని అందరూ ఆదుర్దాగా కనిపెట్టుకుని వున్నారు. కొందరు కళ్ళొత్తుకున్నారు

ఇరుపకొట్టు ఇంద్రయ్య పెళ్ళాం చంద్రమ్మ. "మాలక్ష్మమ్మగారికి అరవై ఏళ్ళుండవూ?" అంది

దానికి సోందేవమ్మగారు అందుకొని, "చంద్రమ్మా. నీదంతా చాదస్తం కాకపోతే మాలక్ష్మమ్మగారికి అరవై ఏళ్ళేనా! ఆమెకు డెబ్భై ఏళ్ళు చూలాగ్గా వుంటాయి. ఆమె ఇప్పటి మనిషా? మేం కాపురానికొచ్చేసరికే ఆమెకి వాళ్ళ అబ్బాయి రఘురాముడు పుట్టాడు అప్పటికే వీళ్ళ రఘురాముడు అయిదేళ్ళ కుర్రవాడయితేనూ?" అంది

అక్కడవున్న వాళ్ళంతా, 'అవును, డెబ్భై ఏళ్ళుంటాయి!' అన్నారు

మిషనుకొట్టు మీరాబాయి. "మాలక్ష్మమ్మగారికి ఈ మాయదారి పక్షవాతం రోగం వచ్చిందిగాని, పాపం అంతదాక మనిషి చక్కగా తింటూ తిరుగుతుండేది కదమ్మా!" అంది

"మరే!" అంది కోమటి పున్నమ్మ.

ఇంతలో ఎవరో, మళ్ళీ రెండోసారి తులసినీళ్ళు పొయ్యమన్నారు

సత్యమూర్తి పోశాడు గుటకేసింది.

"నీళ్ళు గుటకేసిందంటే ఇంకా జీవమున్నట్లే! అప్పుడే పోదు!" అని అందొకావిడ

"మిగతా కొడుకులూ, కూతుళ్ళూ కూడ రావాలిగా! మరి ఎవరిచేతిమీదుగా పోవాలని వుందో!" అంది కోమటి పున్నమ్మ

సోందేవమ్మగారు, "వస్తానయ్యా సత్యమూర్తీ! ఇలాగే కనిపెట్టుకుని వుండండీ! మరి ఆ ఘడియలు వచ్చే వరకు మనం చేయగలిగిందేం వుంది?" అని, ఆపసోపాలుపడుతూ మెల్లగా తన కాయాన్ని బయటికి చేరవేసింది.

మిగతావాళ్ళు కూడ ఒక్కొక్కరే బయటికి నడిచారు.

భాగ్యమ్మ విసనకర్రతో మాలక్ష్మమ్మకి విసురుతూ కూర్చుంది సత్యవతమ్మ ఆమె చేతిలోని విసనకర్ర అందుకొని అత్తగారికి విసరసాగింది.

భాగ్యమ్మకు పుట్టెడు చెవుడు, పైగా కాస్త చాదస్తం భాగ్యమ్మ మాలక్ష్మమ్మకు తోడబుట్టింది ఆమెకు వెనకాముందూ ఎవరూలేరు

మాలక్ష్మమ్మకు కాలుచెయ్యీ ఆడుతూ, మనిషి బాగా తింటూ తిరుగుతున్న రోజుల్లో కొడుకులూ, కూతుళ్ళూ మా దగ్గరికి రమ్మంటె మా దగ్గరికి రమ్మని పోటీలు పడ్డారు అలా పోటీలుపడింది ఆమె మీద ప్రేమవుండి కాదు - ఇంట్లో పనిపాట్లు చేస్తుందనీ, పిల్లల్ని కనిపెట్టుకొని వుంటుందనీన్నూ! ఆమె తనిల్లు వదలి తాను రానంది. ఇక ఆమె మంచానబడ్డా ఎవరికి వాళ్ళు తప్పించుకున్నారు ఏదో వూళ్ళో వున్న భాగ్యమ్మను వెదకి తీసికొచ్చి ముసలితల్లికి తోడుగా పెట్టి తమ బాధ్యత తీర్చుకున్నారు

చెవిటి భాగ్యమ్మే అక్కగార్ని కనిపెట్టుకొని వుంది ఇన్నాళ్ళుగా తల్లికి సీరియస్‌గా వుందని భాగ్యమ్మే అందరికీ టెలిగ్రాంలు ఇప్పించింది.

"రాత్రి పడుకోబోయేదాకా బాగానే వుందమ్మా సత్యవతీ. పడుకోబోయే ముందు రోజూ రాత్రుళ్ళు వేసుకునే మందుబిళ్ల ఇచ్చాను, వేసుకుంది. పాలుగాచి ఇచ్చాను. పంచదార సరిపోలేదు అంది. ఇంకో చెమ్చాడు వేశాను తాగి పడుకుంది..." ఇలా తన ధోరణిలో తాను చెప్పుకుపోతూంది...

సత్యవతమ్మ మధ్యలో అడ్డుతగిలి, "ఇంకాపు

**కాని అందరూ ఆశించినట్లు మాలక్ష్మమ్మ ప్రాణం, చిన్న కొడుకు వచ్చి తులసినీళ్ళు పోసినా పోలేదు. గిజగిజ లాడుతూనే వుంది. డెబ్భై సంవత్సరాలకి పైగా అంటి పెట్టుకొనివున్న ఆ 'బొంది'ని వదిలిపోలేనంటూంది!**

తల్లీ నీ సోది! మొదలుపెట్టావంటె ఆపవుకందా!" అంది విసుగ్గా

చెంచిటి భాగ్యమ్మ, "నీ పెళ్లాం ఏవంటుం దిరా సత్యం? మీ అమ్మను గుంటూరు పెద్దాసుపత్రికి తీసికెళ్లుదాం అంటుందా?" అంది

"ఆవిడెత్తేం కర్మా, నిన్ను కూడ తీసుకెళ్లుతా పదా!" అంది సత్యవతమ్మ చిరాగ్గా...

ఆ రాత్రికి నెల్లూర్నుంచి మాలక్షమ్మ పెద్ద కూతురు మంగతాయారు దిగింది. తెల్లారేసరికి మదరాసు నుంచి మెయిల్‌లో రెండో కొడుకు రాధాకృష్ణా కోడలు అనూరాధా దిగారు

మరి కాసేపటికి మాలక్షమ్మ చిన్నకూతురు కనకం వైజాగ్ నుంచి వచ్చింది

వచ్చిన వాళ్లంతా మాలక్షమ్మ చెవుదగ్గర నోరు పెట్టి, 'అమ్మా, అమ్మా! చూడూ నేనూ-' అని గట్టిగా పిలిచి పలకరిస్తోన్నారు నోట్లో తులసినీళ్లు పోస్తున్నారు

ఎవరు వచ్చినా, ఎవరు ఎంతగా పిలిచినా ఆమె పరిస్థితిలో మార్పేం లేదు కదలటం లేదు- కళ్లువిప్పి చూడటం లేదు మనిషి మన తెలివిలోకి రావటం లేదు తులసినీళ్లు మాత్రం గొంతులోకి దిగుతూనే వున్నాయి...అదొక్కటే ఆమె ఇంకా ప్రాణంతో వుందని చెప్పటానికి!

ఇహ మిగిలిపోయింది - మాలక్షమ్మ చిన్న కొడుకూ, ఆఖరివాడూ అయిన రఘురాం! అతను హైదరాబాదులో వుంటాడు

"అమ్మ ప్రాణం రాము కోసమే ఆగివుంది! అమ్మకు ఎలాగైనా కడగొట్టువాడంటేనే ప్రేమ! వాడొచ్చేసరకు ప్రాణం పోదు!" అని అంతా అనుకున్నారు

అందరూ రావల్సిన రఘురాం కోసం కని పెట్టుకొని కూర్చున్నారు.

మధ్యాహ్నం దాటినా అతను రాలేదు. మొదట యిచ్చిన టెలిగ్రాం అందిందో లేదో అని మళ్లీ ఇంకో టెలిగ్రాం యిచ్చారు

మాలక్ష్మమ్మ ఇంకా కొనవూపిరితో అలాగే పడివుంది. అందరూ ముక్కుమీద వ్రేలు వేసుకున్నారు. 'చూశావా! ఆ జీవుడు బెంగ తీరక కావాల్సినవాళ్ళకోసం ఎట్టాకొట్టుకులాడుతుందో!' అన్నారు అందరూ ఆమె ప్రక్కన కూర్చొని కబుర్లు మొదలుపెట్టారు. మరికొందరు తాళ్ళుగాలిన పిల్లుల్లాగా వీధిలోకి యింట్లోకీ తిరుగుతున్నారు. వచ్చేరిక్షా పోయ్యేరిక్షానుచూస్తున్నారు -రఘురాం వస్తున్నాడేమోనని!

సాయంత్రం నాల్గుంటలు దాటాకా రఘురాం అతని భార్యా సర్వమంగళ ప్రత్యక్షం దిగేరు

వాళ్ళను చూచి మళ్ళీ ఇరుగుపొరుగువాళ్ళంతా మూగేరు.

కోంపటి పున్నమ్మ! "రావయ్యా రాముడూ! చిన్నకొడుకువు నీకోసమే మీ అమ్మ ప్రాణం కొట్టుకులాడుతూంది" అంది అదేదో వేడుగ్గా.

రఘురాం చేతికి తులసినీళ్లు పాత్ర అందించి తల్లి నోట్లో పొయ్యమన్నారు.

అతను తులసినీళ్ళు పోశాడు.

అయిపోయింది-అయిపోయింది. అదిగో హంస లేచిపోతుంది అన్నారు ఆఖరి గడియలు వచ్చేశాయి అన్నారు అందరూ ఎగబడ చూశారు

కాని అందరూ ఆశించినట్లు మాలక్షమ్మ ప్రాణం, చిన్నకొడుకు వచ్చి తులిసినీళు పోసినా పోలేదు యింకా ఏ మూలో గిజగిజలాడుతూనే వుంది. డబ్బై సంవత్సరాలకి పైగా అంటిపెట్టుకొని వున్న ఆ 'బొంది'ని వదిలిపోలేనటూంది!



"ఇంకా రావాల్సినవాళ్ళు ఎవరైనా ఉన్నారా సత్యమూర్తీ!" అని కోసారి వేంకటాచారి అడిగాడు

"ఎవరూ లేరండీ. రావల్సిన వాళ్ళందరూ ఇక్కడే ఉన్నాం!" అన్నాడు సత్యమూర్తి.

"మరింకెవరికోసం పాపం ఆ సుందరి ప్రాణం ఇలాగ అట్లా కొట్టుకులాడుతూంటే?" అన్నారాయన

కోడలి పున్నమ్మ "మాలక్ష్మమ్మగారికి పాపం మనుమలూ, మనుమరాళ్ళమీద ఉందేమో? పిల్లల్ని తీసుకురాకుండా పెద్దవాళ్ళే వచ్చారేమోనని దిగులుతో ఉంటారేమో?" అంది

"పిల్లల్ని తీసుకురావడానికి ఎక్కడ వీలవుతుంది పున్నమ్మగారూ? మా పెద్దమ్మాయి పద్మకు పెళ్ళిచూపులు. ఖుర్చీరెడ్డిపాలెం వాళ్ళు పిల్లను చూస్తామని వస్తామని కబురు పంపారు. అంతలోకి ఈ టెలిగ్రాం వచ్చింది. నేను కూడా హడావిడిగా పరిగెత్తుకుంటూ వచ్చా!" అంది మంగతాయారు

"నిన్న మీ పద్మ పెళ్ళిచూపులంటున్నావు మా సంగతి ఎవరికి చెప్పుకోను? మా అమ్మాయి లతకి కాన్పుకురావలసి వచ్చింది. దానికి కనే నెలలు ఇవాళో రేపో పురుడు వచ్చేట్టుంది. సంక్రాంతి పండుగకని మా అమ్మాయిలూ, అల్లుళ్ళూ అంతా వచ్చారు. ఇంటినిండా చుట్టాలు. అందర్నీ వదిలేసి మేం ఇద్దరం ఇలా వచ్చాం!" అంది పెద్దకోడలు సత్యవతమ్మ నిష్టూరంగా.

"పిల్లలంటూ పుట్టాక బాధ్యతలూ బంధాలూ లేకుండా ఎలా ఉంటాయి లే అమ్మా! పిల్లలున్న వాళ్ళ ఇబ్బందులు పిల్లా పీచూ లేని పున్నమ్మగారికేం తెలుస్తాయి?" అని దీర్ఘం తీసింది సోందేవమ్మ.

"మధ్యలో నా ప్రసెందుకూ?" అని పున్నమ్మ తెగించుకుంది

మరి కాసేపటికి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు

ఆ రాత్రికి అందరూ కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేశారు.

ఎవరికివాళ్ళు చాపలూ, దిండ్లూ వేసుకొని మాలక్ష్మమ్మను పడుకోబెట్టిన ఆ హాల్లోనే తలా ఒక ప్రక్క పడుకున్నారు

కొందరు గదుల్లోకి సర్దుకున్నారు.

నాగమ్మ "పిల్లల్లారా! అందరూ అలా పడుకోపోతే - కాస్త మీ అమ్మ దగ్గర కూర్చొని భజనలు చేయకూడదా? హరినామ స్మరణ విని మీ అమ్మ ఆత్మ అరిచి తిన్నగా పున్నెలోకాలకు పోతుంది!" అంది

మాకు నిద్రవస్తోందని ఒకరంటే, మాకు భజనలూ కీర్తనలూ రావు తల్లీ అని ఇంకొకరన్నారు.

ఎవరి దారిన వాళ్ళు పడుకున్నారు

ఇదేం పట్టని మాలక్ష్మమ్మ వీళ్ళ భజనలకూ ప్రార్థనలకూ అతీతమైన అలౌకికమైన స్థితిలో ఉంది. ఆమె కొనప్రాణం దక్కించుకోవాలనే కష్టంగా ఉన్న ఆ గొంతులో ఏమూలో దెబదెబలాడుతూ ఉంది...

ఆ రాత్రి కూడా గడిచిందిగాని మాలక్ష్మమ్మ మూర్ఛ విడలేదు

తెల్లవారింది. ఇంట్లో మళ్ళీ సందడి మొదలయింది

అందర్లోకి సత్యమూర్తి కాస్త ఓపికపట్టేడు. తిండిపుష్టి ఉన్నవాడు ఉదయం టిఫిన్‌గా పుల్లట్లు పెసరట్టూ, ఉప్మా చేయించాడు. అందరూ టిఫిన్లు తింటూ, కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేశారు. చాలరోజుల తర్వాత అందరూ ఒక్కచోట కలవటంవల్ల ఎక్కడెక్కడి కబుర్లూ వస్తున్నాయి

మాలక్ష్మమ్మను క్రింద పడుకోబెట్టి ఆరోజుకు మూడో రోజు! ఆమె పరిస్థితిలో మార్పు లేదు. అటో-ఇటో తేలని సందిగ్ధావస్థ.



**అదలేదు**

"మీ హీరోయిన్ గొప్ప అందగత్తె. కానినీకూ అదలేదని నాటకంలో ప్రయోజనం ఏమిటి!" అన్నాడు స్నేహితుడు నిర్మాతతో.

"అసలు కోటితో తీసినసినిమా కూడా బాక్సాఫీసులో అదే నా సొమ్ము... అదే నా బాధ..." అన్నాడు నిర్మాత.

-కె. వి. శ్రీనివాసమూర్తి (గొండనముకళ్ళం)

అమెరికన్ ఆసుపత్రిలో మాటేస్తే ప్రాణం ఉండేమోనని ఎవరో అన్నారు. సత్యమూర్తి వాళ్ళ కుటుంబ వైద్యుడు శాస్త్రిగారితో సంప్రదించాడు. ఆయన వచ్చి పరీక్ష చేసి-

"ఆమె మీద ఆశ పెట్టుకోవద్దయ్యా సత్యమూర్తీ! గొప్పగా ఆమె ఆ చివరి ఘడియలకోసం కనిపెట్టుకొని ఉండటం తప్ప మనం చేసేదేమీ లేదు!" అన్నాడు

మంగతాయారు వాళ్ళతో మాట్లాడుతున్న సోందేవమ్మ, "సత్యమూర్తీ! నేను చెప్తున్నాగా మీ అమ్మ అమావాస్య ఘడియలు దాటి గాని పోదమ్మా! పక్షం రోజులు ఎక్కడిదాకా అన్పిస్తుంది!" అని మెల్లగా తన దార్ని తాను పోయింది

'అమావాస్య ఘడియలా? ఈ చివరి ఘడియ మనకు తట్టలేదు సుమా! అని అనుకున్నాడు

సత్యమూర్తి ఇంట్లో అంతా పెద్దకి పంచాంగం బయటకు తీసి చూశాడు. షాక్ తిన్నట్లు "ఓ మైగాడ్!" అన్నాడు

"అమావాస్య ఘడియలు ఆవల్లుండిగాని రావు. అంతవరకు ఇంతే!"

ఆమాట వినగానే అందరూ డీలాపడిపోయారు. ఎవరికీ నోట మాటరాలేదు. ఎవరి వాళ్ళ దీర్ఘాలోచనలో మునిగిపోయారు


ముందుగా మాట్లాడింది రెండోవాడైన రాధాకృష్ణ

"అంటే ఇంకా మూడ్రోజులా? ఆ తర్వాత దిన్నకర్మకు మరో మూడ్రోజులు. అయ్యబాబోయ్ ఎలా?" అన్నాడు

"ఏం చేయమంటావురా?" అన్నాడు సత్యమూర్తి

"మా మావగారు అనూపేట మీద ఇంకో రెంపెరిని ఫ్లోట్ చేద్దాం అంటున్నాడు. ఆ రెంపెరి రిజిస్ట్రేషన్ వ్యవహారాలు ఎక్కడి





**లేదు**

"ఏరా? చదువుసంధ్యల్లేకుండా నాటకాల్లో వేషాలేస్తున్నావటగా?" కోపంగా అడిగాడు వెంకటాస్వామయ్య.

"లేదు జనకా! నా యందు గిటవి వాటు మీకివియన్నియూ చెప్పియుంటిరి" అన్నాడు కృష్ణ.

-ఎ. నాగమల్లేశ్వరరావు (మచిలీపట్నం)

పక్కడ వుండిపోయాను. ఆయన ఏమనుకుంటారో ఏంటో?" అన్నాడు దిగులుగా.

అతను ఇల్లరికపుటల్లుడు. మామగారి కనుసన్నల్లో మెలిగేవాడు.

రఘురాం "నా ఆఫీసులో ఇంటర్వ్యూ వుంది. ఎవరైనా మినిష్టర్స్ పట్టుకోవాలి! ఆఫీసరు పోస్టు మళ్ళీ ఈ అవకాశం తప్పితే యింక రాబోదు!" అన్నాడు దిగులుగా.

ఇంతలో కనకం. "అమ్మా నా బొంబాయో!" అని చేత్తో గుండెలు కొట్టుకుంది.

"బొంబాయి ఏంటి బొంబా!" అంది మంగతాయారు.

"మా ఆయన (ట్రైనింగుకి) విమానంలో బొంబాయి వెళ్తున్నాడు. నన్నుకూడ తీసి కెళ్తాను అన్నారు. మొదటిసారి విమానం ఎక్కొచ్చుగదా. బొంబాయి చూడొచ్చుగదా అని తెగ సంబరపడిపోయాను. ఇంతలో ఈ టెలిగ్రాం ఒకటి వచ్చింది!" చిరాగ్గా సీరసంగా అంది.

రెండో కోడలు అనూరాధ "ఓ మైగాడ్! మా లేడీస్ క్లబ్బు ఏనివర్సరీ వుంది. మా ప్రెసిడెంటా నన్ను ఫంక్షన్ కమిటీకి సెక్రటరీని చేశారు. ఇన్నిరోజులు నేను వుండను కావాలంటే పోరండండి!" అని నసగటం మొదలు పెట్టింది.

"మా కర్మ పెళ్ళిచూపులోయ్ తండ్రీ!" అంది మంగతాయారు నీరసంగా.

"మా అమ్మాయి ఈ పాటికి కనే వుంటుంది తల్లోయ్!" అంది సత్యవతమ్మ దిగులుగా.

వాళ్ళంతా ఇలా దిగాలుపడి వుండటం చూసి పనిమనిషి భాగ్యమ్మ "మీ అమ్మగురించేనా అంత దిగులు పడిపోతున్నారు? మీ అమ్మకేం ఫర్వా లేదు మళ్ళీ మామూలు మనిషి అయి తిరుగుతుంది చూడండి! మా అమ్మలాగే తొంభై ఏళ్ళు బ్రతుకుతుంది!" అని వాళ్ళకు ధైర్యం చెప్పింది.

ఆమె మాటలకు వాళ్ళంతా ఒకరి మొగాలు ఒకరు చూసుకున్నారు.

మధ్యాహ్నం భోజనానికి సత్యమూర్తి కొరమీను చేపల పులుసు పెట్టించాడు.

భోజనాలప్పుడు కనకం "అమ్మ వెండికంచం నేను తీసుకుంటాను!" అంది.

మాలక్ష్మమ్మకు బంగారు పువ్వు వేసిన ఒక పెద్ద వెండికంచం వుంది. ఆ కంచం అంటే ఆమెకు ప్రాణం. తన కంచాన్ని ఎవర్నీ ముట్టనివ్వదు. తనకు జబ్బు చేశాక కూడా పట్టెడు మెతుకులు తిన్నా, పిడికెడు మెతుకులు తిన్నా - ఆ కంచంలో తప్ప వేరే దాంట్లో తినేదికాదు, దాంట్లో వేరే వాళ్ళను తిననిచ్చేదికాదు.

"చిన్నకూతుర్ని కాబట్టి అమ్మ వెండికంచం నాకే రావాలి!" మళ్ళీ కనకమే అంది.

పెద్దకోడలు సత్యవతమ్మ మొగం చిట్లించి. "ఆ కంచం నీవు తీసికుంటే ఎలాగమ్మా కనకం? రేపాబిడ్డకు దినవారాలకు బోలెడు ఖర్చు అవుతుంది ఆ కంచాన్ని అమ్మివేద్దాం!" అంది.

దానిమీద తర్జన భర్జనలయ్యాయి.

ఆ రాత్రికూడ అలాగే గడిచిపోయింది. మాలక్ష్మమ్మ బ్రతుకు తెల్లవారకుండానే తెల్లవారింది.

మళ్ళీ పూళ్ళోవున్న చుట్టాలూ పక్కాలూ. తెలిసినవాళ్ళూ వచ్చి చూసిపోతున్నారు. తలా ఒక సలహా చెప్పిపోతున్నారు.

వాళ్ళింటి గాజుల బత్తుడు గాజుల రామయ్య వచ్చి చూసి. "మీ అమ్మగారికి ఈ యింటిమీద మమత ఎక్కువ అందుకే ఆమె జీవుడు ఈ యింటిని వదిలిపోలేక కొట్టుకులాడుతూంది! మీ యింటి నూతిలోని నీళ్ళతో యింటి ద్వారబంధాలూ తలుపులూ, గోళ్ళేలూ కడిగి ఆ నీళ్ళు ఆమె గొంతులో పొయ్యండి!" అని సలహా యిచ్చాడు.

అతని సలహాను తుచ తప్పకుండా పాటించారు అయినా లాభం లేకపోయింది మాలక్ష్మమ్మ ప్రాణం ఆ బొందిని వదలి పోనన్నది పోస్తోన్న తులసినీళ్లు గొంతు దిగుతూనే వున్నాయి!

ఆరోజప్పుడే నాల్గోరోజు! అందరికీ అసహనంగా వుంది. ఇలా ఎన్నిరోజులు వుండాలో అని గొణుక్కుంటున్నారు. అవతల తమ పనులు పాడై పోతున్నాయని తెగ బాధపడిపోతున్నారు.

ఆ సాయంత్రం ముగ్గురు కోడళ్ళూ ఒక్క చోట జేరారు దొడ్లో పూచిన సన్నజాజి పూలతో పూలలు కట్టుకుంటూ కబుర్లు మొదలుపెట్టారు.

'ముసలావిడది మొండి ప్రాణంలాగా వుంది. మనల్ని అందర్నీ ఇలా ఏడిపించుపోతే ఆ వచ్చేదేదో తొందరగా రావకూడదా?' అని గుసగుసలాడుకున్నారు.

"తొందరగా పోవటానికి ఏదైనా యింజక్షను చేయిస్తేనో అక్కయ్యా!" అంది చిన్నకోడలు సర్వమంగళా ప్రద.

"ఛా, అలా అనకూడదు ప్రదా!" అంది సత్యవతమ్మ.

వీళ్ళు ఇలా మాట్లాడుకుంటూంది ఎక్కడో కాదు మాలక్ష్మమ్మను పడుకోబెట్టిన చోటనే!

వీళ్ళ మాటలు గురించి తెలియని మాలక్ష్మమ్మ అలాగే 'కట్టె'లాగా పడివుంది. పరలోకంలోంచి వచ్చే 'పిలుపు' కోసం నిరీక్షిస్తోన్నట్లుంది, తన తుది క్షణాలను లెక్కపెట్టుకుంటున్నట్లుంది!

చీకటి పడింది. రాత్రి యింది వెన్నెల వచ్చింది. మందపవనాలు వీచాయి. సన్నజాజులు గుబాళించాయి...

ఒకరాత్రి సమయాన రఘురాంకు ఎవరో

ఎందుకు?

*శోభ*



తిట్టిలేపినట్టు గబుక్కున మెలకువ వచ్చింది కళ్ళు తెరిచి చూశాడు భార్య సోమ్మసిల్లి పక్కలో తన వీద వుంది. ఆమె చేతులు తనని చుట్టుకొని వున్నాయి

రఘురాంకు ప్రక్కహాల్లో తన కన్నతల్లి మరణశయ్యమీద వుందన్న విషయం గుర్తుకు వచ్చింది గుండెలు బరువెక్కాయి. మనస్సు మూల్గింది

చిరాగ్గా భార్య కరచరణ బంధాలను వదిలించు కొని లేచాడు.

మెల్లగా ప్రక్క హాల్లోకి వచ్చాడు

హాల్లో చిన్న బల్బు సన్నగా వెలుగుతూంది. అందరూ తలా ఒక మూల నిద్రపోతున్నారు

రఘురాం తల్లిని పడుకోబెట్టిన వైపు చూశాడు.

ఆమె నాలుగురోజుల్నుంచి ఎలా వుందో అలాగే అచేతనంగా వుంది నిద్రగాని నిద్రలో వుంది!

జీవన్మరణరేఖ అంచున నిలబడి ఆ ఈశ్వరుని 'పిలుపు' కోసం ఎదురు చూస్తోన్నట్లుంది!

మెల్లగా క్రింద తల్లి ప్రక్కన కూర్చున్నాడు.

తల్లి కాళ్ళూ చేతులూ ఎండిపోయిన కట్టెపుల్ల ల్లాగా వున్నాయి. మనిషి ఎముకల గూడులాగా వుంది. దవడలు లోపలికి తోసుకుపోయి లొట్టలేర్పడ్డాయి. కళ్ళు లోపలికి పీక్కుపోయి గుంటలు పడ్డాయి.

ఏ క్షణంలోనయినా మునిగిపోయే చిల్లిపడ్డ పాతపడవలాగా వుంది తనను నవమాసాలూ మోసి. కని, పెంచి పెద్దచేసిన కన్నతల్లిని ఆ స్థితిలో, ఆ రూపంలో చూస్తోంటే తన గుండెల్లో ఏదో గుబులురేగుతూంది...

తాను పోయినసారి అంటే మూణ్ణెల్లక్రితం వచ్చినప్పుడు తల్లి అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

తాను ఆఫీసుపని మీద విజయవాడ వచ్చాడు తల్లిని చూద్దామని నూజివీడు వెళ్ళాడు

తను వచ్చిన అలికిడికి మంచంలోంచి కళ్ళు చికిలించుకొని చూస్తూ, "ఎవరే బాగ్గెం వచ్చిందీ?" అంది

ఆమెకు రెండేళ్ళ క్రితమే కంటిచూపు కూడ పోయింది. చెవులు మాత్రం సుబ్బరంగా విని పిస్తోన్నాయి

"నేనే అమ్మా రాముని!" అంటూ మంచం పట్టెమీద కూర్చున్నాడు.

"రామూ, నివటా అబ్బాయ్!" అంటూ తడుముకుంటూ తన చెయ్యి పట్టుకుంది పూరికే తన చేతిని నిమురుతూ వుంది.

ఆమె కిష్టమని పూర్ణంచి పాలంగవా తీసు కొచ్చాడు తాను పాలకోవాను కొంచెం కొంచెం ఆమె నోట్లో పెట్టుతూవుంటె చప్పరిస్తోంది

ఇంతలో వుండి వుండి ఏడవడం మొదలు పెట్టింది

"పాపిష్టిదాన్ని, నాకు చావు రాకుండా వచ్చిందేరా? ఆ దేముడు నన్నెప్పుడు తీసుకుపోతాడో!" అంది ఏడుస్తూ.

అప్పుడు తల్లి అన్నమాటలు గుర్తుకువచ్చి రఘురాం కళ్ళల్లో నీళ్ళు తిరిగేయి నిన్న తిసి కెళ్ళటానికి ఇంకా ఆ దేముడు రాలేదా అమ్మా అనుకున్నాడు

తల్లి చేతిని తన చేతిలోకి తీసికొని ప్రేమగా నిమిరేడు

ఈ చేత్తోనే తల్లి తనను పెంచింది లాలించింది. లాలపోసింది ఈ చేత్తోనే తనకు గోరు ముద్దలు తినిపించింది. జోకొట్టింది తాను అల్లరి చేస్తే ఈ చేత్తోనే తనను దండించింది

రఘురాంకు తన బాల్యపురోజులు గుర్తుకు వచ్చాయి తన చిన్నతనంలో తండ్రి రంగ




గుర్రం గాడిద నేను గొప్పంటే నేను గొప్పని వాదించుకుంటున్నాయి.

"నీ గొప్పతనానికి నిదర్శనం చెప్పు?" అంది గుర్రం కోపంగా.

"మనుషుల్లో కూడా గాడిదా అని పిలుచు కుంటారు తెల్సా?" అంది గాడిద.

-పి. శ్రీదేవి (విజయవాడ)

నాయకి అనే ఒక సానిస్త్రీని వుంచుకున్నాడు ఆమె కోనేటిపేటలో వుండేది తండ్రి ఆమెకు ఒక పాతమేడ కూడ కొనిపెట్టాడు.

తండ్రి రోజూ రాత్రుళ్లు భోజనం అయ్యాక తలగుడ్డ చుట్టుకొని, క్రిరుచెప్పులు తొడుక్కొని, నోట్లో చుట్ట వెలిగించి ఆ రంగనాయకి యింటికి బయలుదేరేవాడు

తల్లి తనని దంకనేసుకొని వీధిగుమ్మంలో నిలబడేది అలా విలాసంగా వేశ్య యింటికి వెళ్తున్న తండ్రివంకే చూస్తూండేది ఆయన ఆ వీధి మలుపు తిరిగేవరకు అలాగే అక్కడే నిలబడేది ఆయన కనుమరుగయ్యాక దీర్ఘంగా నిట్టూర్చి లోపలికి వచ్చేది. ఒక్కోసారి ఏడ్చేది.

అదొక పేథటిక్ సీను!


రాత్రుళ్లు తండ్రి ఎక్కడికి వెళ్లేవాడో-తల్లి ఆ సమయంలో ఎందుకలా కృంగిపోయేదో తనకు మొదట్లో తెలిసేదికాదు తెలుసుకునే 'వూహ' వచ్చాక. తెలిశాక తల్లిమీద అపారమైన ప్రేమా జాలీ కలిగేవి; తండ్రి మీద విపరీతమైన ద్వేషం కలిగేది!

యేమండలం దగ్గర వున్న మామిడితోట ఆ రంగనాయకి పేర తండ్రి వ్రాశాడని తెలిసిన రోజున తల్లి తనని గుండెలకదుముకొని, 'మిరంతా ఏమయిపోతారురా?' అని కుళ్లి కుళ్లి ఏడ్చింది.

...ఆ పాత సంగతులన్నీ గుర్తుకువచ్చి రఘురాం గుండెలు ఇలా ఆక్రోశించాయి

మా కోసం అప్పుడు అంతగా తపించిపోయిన నీ కోసం ఇప్పుడు మేం ఏం చేస్తున్నాం అమ్మా? నీ చావు కోసం కనిపెటుకొని కూర్చున్నాం. ఇంకా నీ ప్రాణం పోలేదని చిరాకుపడుతున్నాం విసుక్కుంటున్నాం. నసుక్కుంటున్నాం!

ఈ యింట్లో నీ కోసం యింకా ఏం మిగిలి వుందమ్మా వున్నావు? వెళ్ళిపో అమ్మా!





## కోతలు

రాజారావుకు కోతలు కోయడం అలవాటు

"అప్పుడప్పుడు వండర్స్ జరుగుతుంటాయి. మా అంకుల్ లాస్టమినిట్‌లో ఓ విమానం నుంచి దిగిపోయారు. అదే రష్యా వాళ్ళు కూల్చేసిన కొరియా విమానం..." అన్నాడు

"అందులో మీ అంకుల్ వున్నారనుకుంటే బహుశా రష్యావాళ్ళు కూల్చేసి వుండేవారు కాదు..." అన్నాడు మిత్రుడు రామారావు వుండబట్టలేక.

-చిన్ని (రాజమండ్రి)

నీ వంట్లోని ప్రతి రక్తపుబొట్టూ మా కోసమే ధారపోశావు. నీ జీవితంలోని ప్రతిక్షణాన్నీ మా కోసమే గడపావు! మా కోసం ఇంకా ఏం చెయ్యాలనమ్మా? మా కివ్వటానికి నీలో ఇంకా ఏం మిగిలివుందనమ్మా ఈ తాపత్రయం?

క్రొత్త పెళ్ళికూతురుగా సిగ్గుతో, లేత పారాణి పాదాలతో, గుండెలనిండా తీయటి కలలు నింపుకొని నీవు మెట్టినింటి గడపే ఇది- ఇప్పుడు ఈ గడపను శాశ్వతంగా ఎలా దాటిపోవాలా అని సంశయిస్తున్నావా అమ్మా?

ఎప్పటికీ మరెప్పటికీ తిరిగిరాని దూరప్రయాణమే ఇది అని తటపటాయిస్తున్నావా అమ్మా!

మమ్మల్నందర్నీ వదిలిపోటానికి నీకు మనస్సు ఒప్పటంలేదా. అడుగు పడటంలేదా అమ్మా!

ఇప్పుడు నీతో మాకింకేం పనిలేదమ్మా! మాకు నీ అవసరం తీరిపోయిందమ్మా! ఇంకా నీవు వుండటం మాకందరికీ భారమమ్మా! మా అందరికీ అర్జంటు పనులున్నాయమ్మా!

ఇక నీవు వెళ్ళిపో అమ్మా వెళ్ళిపో!

...ఇలా తనలోతాను ఆక్రోశిస్తూ అప్రయత్నంగా తల్లి చీరకొంగు వంక చూశాడు.

కొంగున ఏదో ముడి కట్టినట్టుంది. ఏంటా అని ఆశ్చర్యంగా ఆ ముడి విప్పి చూశాడు. అది ఆమె తాళిబొట్టు. రూపాయి కాసంత వుంది. తన తండ్రి పోయినప్పట్నుంచీ దాన్ని తల్లి తన కొంగుముడిలో కట్టుకుంటూ వుంది. తన చిన్నప్పట్నుంచీ దాన్ని చూస్తున్నాడు. 'ఆ తాళిబొట్టు అంటే ఆమె కెంత ఇది' ఎందుకో అని అనుకుంటూ వుండేవాడు. ఆమె జబ్బుతో మంచాన పడ్డా, ఇన్నేళ్ళు గడిచిపోయినా దీన్ని వదల్లేదన్నమాట!

...ఇలా అనుకుంటూ తల్లిపంక చూశాడు. అప్పటికే ఆమె ప్రాణం పోయింది. ఏ క్షణాన ఆ తాళిబొట్టును అతడు తల్లి కొంగు ముడిలోంచి తప్పించాడో, ఆ క్షణాన్నే ఆమె ఆత్మ అన్ని ముళ్లూ విప్పుకొని, అన్నిబంధాలూ త్రెంచుకొని పైకి లేచిపోయింది.

✱


# సెవెన్ సీస్ కుటుంబంలో మరింత ఉల్లాసం





**కుటుంబం మొత్తాన్ని ఏడాది పొడుగునా సహజ ఆరోగ్యస్థితిలో ఉంచే ఉపాయం**

రాజు, టీనాలకి— సెవెన్ సీస్ కాడ్ లివర్ ఆయిల్ దిట్టమైన ఎముకల్ని, గట్టి పళ్లను పెంపొందిస్తుంది. శరీరం పెరుగుదలకు దోహదం చేస్తుంది. అమ్మకి సెవెన్ సీస్ పెంట్రుకల్నీ, చర్మాన్నీ నిగనిగలతో నింపుతుంది, కళ్లకు కళకళ తెస్తుంది. నాన్నకి సెవెన్ సీస్ ఆరోగ్యాన్నీ, శక్తినీ ఇస్తుంది. బామ్మనీ, తాతయ్యనీ సెవెన్ సీస్ చక్కగా ఆరోగ్యంగా ఉంచుతుంది, వాళ్ల కీళ్లనొప్పుల్ని తగ్గిస్తుంది.

CHITRA-CAP-19-TEL